క్లుప్తంగా

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు.సోమవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన ఉమ్మడి పెద్దఅడిశర్లపల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ టౌన్ : వాసవీ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సాంబశివరావు, కార్యదర్శిగా పూర్ణచందర్ రావు, ఉపాధ్యక్షుడిగా ఏచూరి అనంతరాములు, సహాయ కార్యదర్శిగా వెంపటి ఆంజనేయులు, కోశాధికారిగా సత్యంతో పాటు కార్యవర్గ సభ్యులుగా గోళ్ల రంగయ్య, రాయపూడి ఉమాశేఖర్, వేముల లింగయ్య, సోమనాథం, వెంపటి సత్యనారాయణ, పాల్వాయి సాంబశివరావు, సలహాదారులుగా సత్యనారాయణ, చంద్రశేఖర్‌రావు, గుండా గోపాలకృష్ణ, పందిరి రవీందర్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక


కొండమల్లేపల్లి : మండలంలోని గుమ్మడవెల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ కమిటీని సోమవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నౌసు మహేష్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా ఆదిరాల వెంకటయ్య మాదిగ, కార్యదర్శిగా నౌసు యాదయ్యమాదిగ, సహాయ కార్యదర్శిగా మాతంగి యాదయ్య మాదిగ, కోశాధికారిగా జినుకల లింగస్వామిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు ఎదుళ్ల ఎల్లయ్య, ఆదిరాల రమేష్, పంది అనిల్, కూర సాలయ్య, ఆదిరాల జానయ్య, ఆదిరాల రాములు, ఆదిరాల శ్రీనివాస్, ఈదయ్య, అంజయ్య, కొండల్, ఆంజనేయులు, వంశీ, గోవర్ధన్ పాల్గొన్నారు.

అగ్రికల్చర్ విద్యార్థుల క్షేత్రస్థాయి పర్యటన


కూరగాయల సాగు వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల పరిధి చిన్నఅడిశర్లపల్లి సమీపంలోని కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యాన ప్రయోగశాల కేంద్రాన్ని సోమవారం హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ హార్టికల్చర్ కళాశాలకు చెందిన బీఎస్సీ 4వ సంవత్సరం విద్యార్థులు క్షేత్ర పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నఅడిశర్లపల్లి, అంగడిపేట, పోలేపల్లి గ్రామాల్లో రైతులకు చెందిన పండ్ల తోటలు, కూరగాయల తోటలు, పూల తోటలకు సంబంధించిన పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. రెండు నెలల శిక్షణలో భాగంగా విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వచ్చినట్లు సైంటిస్ట్ రాజుగౌడ్ తెలిపారు. క్షేత్ర పర్యటనలో విద్యార్థులు దిలీప్, బాలకృష్ణ, జలందర్, నరేష్, సాయి, కృష్ణ, రిషికేష్, శ్రీకాంత్ తదితరులున్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి సాధించాలి


టీ స్టాల్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌ఐ గోపాల్‌రావు

త్రిపురారం : నిరుద్యోగ యువత స్వయం ఉపాధి మార్గాల ద్వారా ఆర్థికాభివృద్ధి సాధించాలని నిడమనూరు ఎస్‌ఐ గోపాల్‌రావు సూచించారు. సోమవారం నిడమనూరు మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసుకున్న టీ స్టాల్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సత్యం, తరి నర్సింహ, కుంభపాటి కోటేష్, మల్లికంటి నాగరాజు, శ్రీను పాల్గొన్నారు.

నందిపాడులో పశు వైద్యశిబిరం

మిర్యాలగూడ టౌన్: మండలంలోని నందిపాడులో సోమవారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 73 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించారు. 80దూడలకు నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మిర్యాలగూడ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శంకర్ రావు, డాక్టర్ రాజశేఖర్, జాని పాష, హసీమ్, శివారెడ్డి, గోపాల మిత్రలు పాల్గొన్నారు.

చిగురిస్తున్న ఆశలు

- భూమిలేని పేదలకు ప్రభుత్వ ఆర్థికసాయం
- సాగర్ నియోజకవర్గంలో 18వేల మంది వ్యవసాయ కూలీలు



హాలియా : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, రూ. 2లక్షల లోపు వ్యవసాయ రుణాల మాఫీ, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లు ఉచిత విద్యుత్ వంటి పథకాలు చేపట్టారు. తాజాగా భూమిలేని నిరుపేదలకు సైతం ఆర్థికసాయం అందించేందుకు అడుగులు వేస్తోంది. ఏడాదికి రెండు విడతల్లో ఆర్థిక సాయం అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 18వేల పైగా ఉన్న భూమిలేని నిరుపేదలు, వ్యవసాయ కూలీల్లో ఆశలు చిగురిస్తున్నాయి.

రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ

కాంగ్రెస్ ప్రభుత్వం భూములు ఉన్న రైతులకు రైతు భరోసా పథకం ద్వారా సంక్రాంతి కానుకగా పంటపెట్టుబడి సాయం అందిస్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక భూమిలేని కౌలు రైతులు, నిరుపేదలకు సైతం ఆర్థికసాయం అందించేందుకు చర్యలు చేపడుతున్నారు. గత ఏడాది 2024 డిసెంబర్ 28 నుంచి ఆర్థిక సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఏడాదికి రూ.12వేలను రెండు దఫాల్లో అందించనున్నట్లు తెలిపారు. మొదటి విడత కింద రూ.6వేలు చెల్లిస్తామని తెలపడంతో భూమిలేని నిరుపేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో భూములు ఉన్న రైతులు ఒక లక్ష 11వేల 41 మంది ఉండగా, 18వేల మందికిపైగా భూమిలేని కౌలుకు వ్యవసాయం చేయడం లేదా కూలీ పనులకు వెళ్తున్నవారు ఉన్నారు.

విడుదల కాని మార్గదర్శకాలు

రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలు, వ్యవసాయ కూలీలకు రైతు భరోసా పథకం కింద సంవత్సరానికి రూ. 12వేల ఆర్థికసాయం అందజేస్తామని ప్రకటించినా ఈ పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం ఎలాంటి మార్గదర్శకాలు విడుదల చేయలేదు. పథకం అమలుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. లబ్ధిదారుల ఎంపికకు ప్రభుత్వం ఏవిధమైన చర్యలు తీసుకుంటుందో తెలియటం లేదు. ఏయే నిబంధనలు విధిస్తారు..ఏ అంశాలను ప్రామాణికంగా తీసుకుంటారు, వ్యవసాయ భూమిలేదని ఎలా నిర్ధారణ చేస్తారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటి వరకు ప్రభుత్వం లబ్ధిదారులకు ఎంపికకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మార్గదర్శకాలు విడుదలయితేనే అర్హులపై స్పష్టత రానుంది.

పేదలకు ఉపయోగం



భూమి, జాగా లేక కూలి పనుల మీదనే ఆధారపడి జీవిస్తున్న మాలాంటి పేదోళ్లకు ఈ పథకం ఉపయోగకరంగా ఉంటుంది. సంవత్సరానికి రూ. 12వేలు ఇస్తామని చెప్పడంతో సంతోషం అనిపించింది. అయితే ఎవ్వరికి ఇస్తారో ఎవ్వరికి ఇవ్వరో ఏం తెలుస్తలేదు. దాంతో కొంచెం ఆందోళనగా ఉంది.

–చిట్టిమళ్ల రమేష్, వ్యవసాయకూలీ, ఇబ్రహీంపేట

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ టౌన్ : మహిళలు ప్రభుత్వ పథకాలను వినియోగించుకుని ఆర్థికంగా ఎదగాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పీ క్యాంపులో 48వ వార్డు కౌన్సిలర్ పందిరి అనిత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి దుర్గాదేవి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం స్వయం సహాయ సంఘాలు ముందుకు వచ్చి ఇలాంటి క్యాంటీన్లను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మెప్మా టీఎంసీ బక్కయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి, ఎండి జానీపాష, నాయకులు పాతూరి శరత్, సోమగాని శ్రీను, బంటు శ్రీను, సంతోష్, బల్గూరి శ్రీనివాస్, ధనావత్ భాస్కర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.


మిర్యాలగూడలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత


గుర్రంపోడులో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఏఎస్పీ మౌనిక

గుర్రంపోడు : ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని, సీసీ కెమెరాలతో ప్రజలకు భద్రత ఏర్పడుతుందని దేవరకొండ ఏఎస్పీ మౌనిక అన్నారు. సోమవారం మండలకేంద్రంలో దాతలు, పోలీసు శాఖ సంయుక్తంగా లక్షన్నర వ్యయంతో ఏర్పాటు చేసిన 11సీసీ కెమెరాలను ఆమె ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. సీసీ కెమరాల భయమే నేరాలను నిరోధిస్తుందని, నేరాలు, దొంగతనాలు, రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు నిందితులను గుర్తించడం సులభమవుతుందని తెలిపారు. ఆర్థిక స్థోమత గల వారు తమ ఇళ్లకు, దుకాణాలకు రక్షణగా సీసీ కెమరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యాక్రమంలో సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ పసుపులేటి మధు పాల్గొన్నారు.

'ఇందిరమ్మ' సర్వేలో ప్రథమ స్థానం

- సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ఇంటింటి సర్వేలో నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ డివిజన్ ప్రథమ స్థానంలో ఉందని సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ తెలిపారు. సోమవారం తన చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజాపాలనలో 1.50లక్షల దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 99.5శాతం పూర్తి చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ భూముల ఆక్రమణపై పూర్తి స్థాయిలో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో తహసీల్దారు హరిబాబు తదితరులున్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్

ఎన్నికల హామీలు అమలు చేయాలి

వేములపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని మాజీ వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధని కోరారు. సోమవారం మండలంలోని బుగ్గబావిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రైతురుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు చేయాలన్నారు. సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, నాయకులు రొండి శ్రీనివాస్, పతాని శ్రీను, అయితగాని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

కొండమల్లేపల్లి : కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉండి ఇటీవల జరిగిన విద్యుదాఘాతంతో మృతిచెందాడు. ఈ మేరకు మంజూరైన రూ.2లక్షల బీమా చెక్కు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో గ కేసాని లింగారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


చెక్కు అందజేస్తున్న రవీంద్రకుమార్

అందుబాటులో పెసర విత్తనాలు

హాలియా : అనుముల మండలంలోని రైతులకు పెసర విత్తనాలను సబ్సిడీపై అందించనున్నట్లు ఏఓ సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎఫ్ఎస్ఎం పథకం ద్వారా మండలానికి రెండు క్వింటాళ్ల పెరస విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలు కావలసిన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ బుక్ జీరాక్స్‌తో వచ్చి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని కోరారు.

ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలన

దేవరకొండ: రెసిడెన్షియల్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో సమానంగా మెనూ పాటించాలని ఏబీవీపీ నాయకులు యలమల గోపిచంద్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలు,వసతి గృహాల్లో విద్యార్థులకు సంబంధించి మెనూ సక్రమంగా పాటించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో సంతోష్,హేమసుందర్,ఈశ్వర్,తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేది ఉపాధ్యాయులే

వేములపల్లి: విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేది ఉపాధ్యాయులేనని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. సోమవారం మండలంలోని సల్కునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన రాచమల్ల వరుణ్ ఈనెల 3, 4 తేదీల్లో జిల్లా స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచాడు. సోమవారం ఎంఈఓ వరుణ్‌కు ప్రశంసా పత్రాన్ని అందించి సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు భీమా, ఉపాధ్యాయులు ఇంతియాజ్, సతీష్‌కుమార్, మమత, శశిధర్‌రెడ్డి, శేఖర్, చిట్యాల జానయ్య, ఉమాబాయి పాల్గొన్నారు.


వరుణ్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేస్తున్న ఎంఈఓ

డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలని వినతి

మిర్యాలగూడ అర్బన్: అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ వర్గ సభ్యుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. డబుల్‌బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం పేదల కోసం నిర్మించిన ఇండ్లు 90శాతం పనులు పూర్తయ్యాయని, ఆ ఇండ్ల వద్ద సదుపాయాలు కల్పించి పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు మల్లు గౌతంరెడ్డి, బావండ్ల పాండు, రవినాయక్, మంగారెడ్డి, అయ్యూబ్, వెంకటేశ్వర్లు, రాంచంద్రు, మల్లయ్య, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి, మంద రాజు, శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులున్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హమాలీల సమస్యలు పరిష్కరించాలి


హమాలీలకు మద్దతు తెలుపుతున్న నాయకులు

మిర్యాలగూడ అర్బన్: సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మల్లు గౌతంరెడ్డి కోరారు. సోమవారం సివిల్ సప్లై గోదాం వద్ద సమ్మె చేస్తున్న కార్మికులకు మద్దుతు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడారు. హమాలీల కూలిరేట్లు పెంచడానికి కమిషనర్ అంగీకరించి సంవత్సరం గడుస్తున్నా.. ఇంతవరకు పెరిగిన కూలి రేట్ల జీఓ విడుదల చేయలేదని అన్నారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్న హమాలీ కార్మికులను ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో నాయకులు దైద దేవయ్య, రామారావు, బాణాల అంజన్‌రావు, బాలకృష్ణ, కోల వెంకటేశ్వర రావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు బీసీ విద్యుత్ ఉద్యోగుల మహాసభ

మిర్యాలగూడ అర్బన్: హైదరాబాద్‌లో ఈ నెల 8వ తేదీన విద్యుత్ ఉద్యోగుల 19వ రాష్ట్ర మహాసభ నిర్వహిస్తున్నట్లు బీసీ విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కోడెపాక కుమారస్వామి, ముత్యం వెంకన్న, సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించాలని, సీనియారిటీలను ప్రకటించిన తరువాతే పదోన్నతులను రెగ్యులర్ చేయాలని, 1999–2004 వరకు ఉద్యోగాల్లో చేరిన వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. జెన్‌కో కారుణ్య నియామకాల్లో ఇంజనీరింగ్ అర్హత కలిగిన అభ్యర్థులకు సబ్ ఇంజనీర్ ఉద్యోగం ఇవ్వాలని, డైరక్టర్ల నియామకాల్లో 50శాతం పోస్టులు బీసీ అధికారులచే భర్తీ చేయాలని కోరారు. మహాసభల్లో రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొంటారని తెలిపారు. మహాసభలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంఘం నాయకులు బ్రహ్మేంద్రరావు, చంద్రుడు, గంజి వెంకటేశ్వర్లు, గిరి, సీతారాములు, చంద్రశేఖర్, రామ్మూర్తి, సత్యనారాయణ, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశమైన ఉద్యోగ సంఘం నాయకులు

దరఖాస్తుల ఆహ్వానం

నల్లగొండ: ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్‌ల కోసం తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీలు ఈ నెల 20లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ సంక్షేమ జిల్లా అధికారి విజయేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాథ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. దరఖాస్తుదారులు తప్పనిసరిగా తెల్లరేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.1,50,000లు పట్టణ ప్రాంతానికి చెందిన వారి ఆదాయం రూ.2,00,000 మించకూడదని తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన శిక్షణ సంస్థ నుంచి టైలరింగ్ కోర్సు సర్టిఫికెట్ ఉన్న వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


హాలియాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్

హాలియా : రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. రైతులకు ఎకరాకు రూ.12వేలు, భూమిలేని రైతు కూలీలకు ఏటా రూ.12వేలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని హర్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం హాలియాలోని ప్రధాన సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పని చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కుందూరు వెంకట్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, పట్టణ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, నాయకులు గౌనీ రాజా రమేష్ యాదవ్, ప్రసాద్‌నాయక్, మజహార్ మొహినుద్దీన్, జూపల్లి శ్రీను, బానుచందర్‌రెడ్డి, నెర్మటి వెంకట్‌రెడ్డి, నకిరేకంటి సైదులు, పాంపాటి శ్రీనివాస్, నాగిరెడ్డి, నరసింహ, రమణారెడ్డి, నామని సుధాకర్, యడవెల్లి రంజిత్, రాంరెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

ప్రశంసాపత్రం అందజేత

కొండమల్లేపల్లి : జిల్లా కేంద్రంలో ఇటీవల నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి భూతరాజు సాయి వర్షిత్ ప్రతిభ చూపినట్లు ఎంఈఓ నాగేశ్వర్‌రావు తెలిపారు. సాయి వర్షిత్ సేంద్రియ ఎరువులు అంశంపై ప్రదర్శించిన స్టాల్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ మేరకు విద్యార్థి భూతరాజు సాయి వర్షిత్‌ను సోమవారం ఎంఈఓ అభినందించి ప్రశంసాపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లెల జనార్దన్‌రెడ్డి, గైడ్ టీచర్లు ఆర్.నర్సింహ, కట్టెబోయిన శ్రీనివాసులు, భానుప్రకాష్, బద్దెల అంజయ్య, అనురాధ, జానునాయక్, సరస్వతి, శ్రీనివాస్‌చారి, అశోక్‌కుమార్, నీరజ, శివప్రసాద్‌రెడ్డి, బాలాజీ, నాగార్జున, సైదులు, శ్రీదేవి, నసీరుద్దీన్ పాల్గొన్నారు.


విద్యార్థి సాయి వర్షిత్‌ను అభినందిస్తున్న ఎంఈఓ, ఉపాధ్యాయులు

క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మిర్యాలగూడ టౌన్ : బీసీలకు దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం స్థానిక అమరవీరుల స్థూపం వద్ద క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వర్‌రావు, ఎర్రబెల్లి దుర్గయ్య, జయమ్మ పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటాం

మిర్యాలగూడ టౌన్: మిర్యాలగూడ పట్టణం పరిధిలో సుమారు 95 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు గుర్తించామని తహసీల్దార్ హరిబాబు తెలిపారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఆక్రమణకు గురైన 112 ఎకరాల ప్రభుత్వ భూమిలో ఇప్పటికే 15ఎకరాలు స్వాధీనం చేసుకున్నామన్నారు.. మిగిలిన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకునేందుకు చర్యలు చేపట్టామని తెలిపారు. సర్వే నంబర్ 5లోని అసైన్డ్ భూమిని కొంత మంది ఆక్రమించారని ఆరోపణలు వచ్చాయని, విచారణ చేపట్టామని తెలిపారు. సమావేశంలో కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కల్పన, ఆర్ఐ రామకృష్ణ, సత్యనారాయణ తదితరులున్నారు.


మాట్లాడుతున్న తహసీల్దార్ హరిబాబు

వ్యవసాయ కూలీలందరికీ రూ.12వేలు ఇవ్వాలి

చింతపల్లి: గ్రామ సభల ద్వారా వ్యవసాయ కార్మికులను ఎంపిక చేసి రూ.12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కంబాల పల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వుడుగుండ్ల రాములు,ఆర్ సత్యనారాయణ,పోతురాజు శ్రీశైలం, గిన్నెల శీను,శ్రీకాంత్, నరేష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

దేవరకొండ: విద్యార్థులు చదువుతో పాటు శాస్త్ర,సాంకేతిక రంగాల్లో రాణించాలని దేవరకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి అన్నారు.ఇటీవల నల్లగొండలో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో పాఠశాలకు చెందిన ఏడవ తరగతి విద్యార్థులు బి.శరత్,ఆర్.సాయిప్రశాంత్ సమష్టిగా తయారు చేసిన హైడ్రాలిక్ క్రేన్‌కు ద్వితీయ బహుమతి లభించింది. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాత్లావత్ శ్రీను,సయ్యద్, వెంకట్‌రెడ్డి, వినోద, జనార్దన్‌రెడ్డి, కుద్రతుల్లా దామోదర్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రీస్తు సాక్షాత్కార ఉత్సవాలు


ప్రసంగిస్తున్న క్రైస్తవ మతగురువు క్రీస్తురాజు

కేతేపల్లి: మండల కేంద్రంలోని మేరి జపమాల మాత చర్చిలో సోమవారం క్రీస్తు సాక్షాత్కార (ముగ్గురు రాజుల పండుగ) ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఉదయం చర్చి ఆవరణలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక చర్చి విచారణ గురువు మాదాను ప్రాన్సిస్ అధ్యక్షతన జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో ఉమ్మడి నలగొండ జిల్లాతోపాటు పొరుగు జిల్లాల్లోని వివిధ చర్చిలకు చెందిన క్రైస్తవ మత గురువులు, ఏసు క్రీస్తు భక్తులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన ముకుందాపురం క్రైస్తవ మత అగ్రపీఠాధిపతి క్రీస్తురాజు తన సందేశాన్నిచ్చారు. అనంతరం క్రైస్తవులకు దివ్య సత్ప్రసాదాన్ని అందజేశారు. వేడుకల్లో చర్చి కమిటీ ప్రతినిధులు పసల ఆరోగ్యయ్య, మాదాను బాలస్వామి, ఆర్లగడ్డ అమర్, జోసఫ్, విజయ్‌రాజు, విజయ్‌కుమార్, పసల దనరాజ్, పాలిశెట్టి జోజప్ప, శౌరి, గుద్దింటి రాయప్ప, క్రైస్తవులు చింతా ఆంధ్రయ్య, బందా లూబెల్, కాల్వ శౌరయ్య, పసల రవి, జార్జి, అవ్వారి రాయప్ప, గుండిగ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతరకు భారీగా తరలి వచ్చిన ప్రజలు

ముగ్గురు రాజుల పండుగ సందర్భంగా ప్రతి ఏటా చర్చి ఆవరణలో జాతర నడుస్తుంది. చర్చి వెలుపల పిల్లల ఆటల వస్తువులు, మహిళల అలంకరణ వస్తువులు, తినుబండారాలు, తదితర దుకాణాలతో వీధి కిక్కిరిసిపోయింది. జాతరకు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన అన్ని మతాల ప్రజలు భారీగా తరలి వచ్చి ఏసుక్రీస్తుకు కొవ్వొత్తులు సమర్పించి మొక్కుకున్నారు. అనంతరం జాతరలో వివిధ రకాల వస్తువులను కొనుగోలు చేశారు. చర్చిలో మేరి మాత విగ్రహం వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం మేరిమాత విగ్రహాన్ని, ఏసు శిలువను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ప్రదర్శన నిర్వహించారు.

తెలంగాణ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీగా కావ్య

మిర్యాలగూడ టౌన్ : తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ జాయింట్ సెక్రటరీగా మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డికాలనీకి చెందిన మాశెట్టి కావ్య ఎన్నికయ్యారు. కావ్య పది సంవత్సరాలుగా న్యూజిలాండ్‌లో నివాసం ఉంటూ వివిధ సామాజిక సేవ కార్యక్రమాల్లో పాల్గొంటోంది. న్యూజిలాండ్ జాయింట్ సెక్రటరీగా మాశెట్టి కావ్య ఎంపిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మాశెట్టి కావ్య